నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
ఆదివారం1జనవరి 2023



నూతన సంవత్సర సంబురాలు

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మహబూబ్‌నగర్ రీజియన్ కార్యాలయంలో నవతెలంగాణ సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం కేక్ కట్‌చేసి కొత్త సంవత్సర వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త ఏడాదిలో సుఖసంతోషాలతో , అందరు ఆరోగ్యంగా ఉండాలని కోరారు. 2022 కు స్వస్తి చెప్తూ 2023కు స్వాగతం పలికారు. ఈ ఏడాది ప్రతి ఒక్కరూ సమాజానికి ఉపయోగపడే విధంగా కృషిచేయాలని కోరారు. 2023 నూతన సంవత్స రంలో ప్రజలు సరికొత్త ఆలోచనలు, ఆశలు,ఆశయాలు, లక్ష్యంతో ముందుకు వెళ్లాలన్నారు. కార్యక్రమం లో నవతెలంగాణ సిబ్బంది పరిపూర్ణం, భాస్కర్, ప్రవీణ్, దిలీప్, శ్రీనివాస్, ఆసీఫ్ ,వంశీ,ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, నాయకులు పాల్గొన్నారు.



కొత్త ఏడాదిలో కొత్త ఆశలు

- 2022కు స్వస్తి 2023కు స్వాగతం....
- గ్రీటింగ్స్, కేక్‌లకు బలే గిరాకి....
- నూతన ప్రాజెక్టులకు శ్రీకారం



అప్పుడే 2022 వచ్చి ఏడాది గడిచిపోయింది.కొత్త ఏడాది వేల కొత్త ఆశలకు స్వాగతం పలుకుతున్నారు. కుటుంబ సపరివారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నారు. నూతన నిర్ణయాలు, కొత్త ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, కొత్తవేడుకలు, కొత్త వేడుకలు ఏడాది పాటు మన వెంట ఉండాలని కోరుకుంటూ.. మనస్పూర్తిగా కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతున్నారు ఉమ్మడి జిల్లా ప్రజలు అనుకున్న గమ్యం చేరుకోవాలని కోరుకుంటూ... నవతెలంగాణ ఇస్తున్న ప్రత్యేక కథనం.

నవతెలంగాణన-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

రాత్రులు చీకటిగా ఉంటాయి.ఎల్లప్పుడు ఏ కష్టాలు లేకుండా ఉండాలన్న తపనతో కొత్త ఏడాదిలో అనేక వేడుకలు జరుపకుంటారు. డిసెంబరు 31 రోజు పాత ఏడాదికి స్వస్తి చెబుతూ.. 2023కు స్వాగతం పలుకు తున్నారు. ఈఏడాదిలో మనకు ఎటువంటి కష్టాలు రాకుండా ఉండాలని ఆశిస్తారు. పోయినేడు అనేక ఒడిదుడుకులు ఎదురయ్యాయి. అయినా.. జిల్లా ప్రజలు కష్ట నష్టాలను తట్టుకున్నారు. ముఖ్యంగా యువత నూతన ఏడాదికి స్వాగతం పలకడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.కంపెనీలు, ఫైనాన్స్ సంస్థలు, ప్రభుత్వ ప్రయి వేటు కార్యాలయాలలో పనిచేస్తున్న ఉద్యోగులు, మహిళలు, విద్యార్థులు, యువకులు కొత్త ఏడాదిలో మంచి రోజులు రావాలని కలలు కంటున్నారు.ముఖ్యంగా జిల్లా ప్రజలు కొత్త వాహనాలు సాగు భూములను కొనుగోలు చేయడానికి ఇళ్ల నిర్మించడానికి కంపెనీలు ప్రారంబి ంచడానికి అన్ని రకాలుగా సిద్దం అవుతున్నారు. గతం కంటే మెరుగైనయ జీవితం ఉండేలా ప్రణాళికలు తయారు చేసుకుంటున్నారు.

గతంలో నూతన సంవత్సరం రోజు అధిక మద్యం తాగి అతివేగంతో వాహనం నడపడంతో ప్రమాదానికి గురై యువకుడు దుర్మరణం పాలయ్యాడు. ప్రభుత్వం మద్యం అమ్మకాల విషయంలో నియంత్రణలు అమలు చేయడం లేదు. రాత్రి వేళల్లో పొద్దు పోయేదాక మద్యం అమ్మకాలు చేయకుండా నియంత్రించాలి.విచ్చల విడిగా అమ్మకాలు చేయరాదు. అతివేగంతో వాహనాలు నడపితే చర్యలు తీసుకోవాలి.తెల్లారితే కొత్త ఏడాది. ఇప్పటికైనా కొత్త ఏడాదిలో సుఖసంతోషాలతో ఉండాలంటే డిసెంబరు 31ని అంతే సంతోషంగా మద్యం తాగుడు దూరంగా ఉండాలని పలు పార్టీలు ప్రజాసంఘాలు కోరుతున్నారు.

హడావుడి : జిల్లాలో 2022ను సాగనంపాలనే పేరుతో విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారు.ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో బేకరి షాపుల్లో కేక్‌లను అధిక ధరలకు అమ్ముతున్నారు.పార్కుల్లో టపాకాయలు కాల్చి వాతావరణ కాలుష్యానికి పాల్పడుతున్నారు.కొత్త ఏడాదిలో ఏలా ఉండాలో ఇప్పటినుండే కలలు గని అంచనాలకు మించి ఖర్చు చేస్తున్నారు. పాలమూరు జిల్లా కేంద్రంలో ఓ యువకుడు డిసెంబరు కోసం లక్షన్నర ఖర్చు పెట్టేందుకు సిద్దం అయ్యారంటే ఖర్చుపె స్థాయిలో ఉందో మనం ఊహించుకోవచ్చు.ఇప్పటికైనా కొత్త ఏడాదిలో ఎటువంటి ఆటంకాలు లేకుండా పాత ఏడాదిని పంపించి కోత్తఏడాదికి ఘన స్వాగతం పలకాలని పలు ప్రజాసంఘాలు కోరారు.

బాలానగర్లో ఆగని ఎక్స్‌పెస్ రైలు

- ఆందోళనలో ప్రయాణికులు
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండలం మీదుగా అనేక ఎక్స్‌పెస్ రైలు తిరుపతి శబరిమలై ఔరంగాబాద్దురై దూరప్రాంతాలకు వెళ్లే ఎక్స్ప్రెస్ రైలు బాలానగర్లో నిలపకపోవడంతో దూర ప్రాంతం వెళ్లే ప్రయాణికులు షాద్‌నగర్. మహబూబగర్ వెళ్లి ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొంటుందని ప్రయాణికులు తెలిపారు. డబుల్ లైన్ విద్యుత్ లైన్ అయినప్పటికీ సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు సర్వేలు నిర్వహించినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంతో విడ్డురంగా ఉందన్నారు. ప్రయాణికులు దూర ప్రాంతం వెళ్లి ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొంటుంది. బాలానగర్ .రాజాపూర్ మండలంలో పరిశ్రమలలో ఇతర రాష్ట్రాలకు చెందిన ఉద్యోగులు ఇక్కడ పనిచేస్తున్నప్పటికీ వెళ్లాలంటే షాద్నగర్. మహబూబ్‌నగర్ వెళ్లి ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ఇప్పటికైనా సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు బాలానగర్లో రెండు సెకండ్లు వారు కోరారు.

జాతీయ రహదారి పై తగ్గిన ప్రమాదాలు



నవతెలంగాణ- బాలానగర్

జాతీయ రహదారి పై తగ్గిన ప్రమాదాలు తగ్గాయని బాలానగర్ గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి తిరుపతి, ఎస్సై జయప్రద అన్నారు. అయ్యప్ప దేవాలయం దారికి మరమత్తులు చేయించిన బాలానగర్ గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి తిరుపతి .సర్పంచ్ ఆలోచనతో సర్వీస్ రోడ్ నుండి నేరుగా వాహనదారులు నెరల్లపల్లి, గుండెడ్, ఉడిత్యాల ప్రజలు ట్రాఫిక్ లోనుండి కాకుండా నేరుగా ఇంటికి చేర్తున్న ప్రజలు జాతీయ రహదారిపై పెద్దయపల్లి మలుపు వద్ద అనేక ప్రమాదాలు జరుగుతున్న యని సర్పంచ్ దృష్ట్యా కి తీసుకోచ్చారు. వారు స్పందించి సొంత నిర్ణయంతో సర్వీసు రోడ్డును ఏర్పాటు చేశారు.గత సంవ్సరం రోడ్ పై ప్రమాదాలు ఎక్కువ గా జర్గుతుండడం తో బాలానగర్ గ్రామ సర్పంచ్ శ్రీమతి విజయలక్ష్మి తిరుపతి ఆలోచించి పాత రోడ్‌ను లెవెల్ చేసి ప్రారంభించారు.రోడ్డు నిర్మాణం పనులు చేసినప్పటి నుండి పెద్దయపల్లి చౌరస్తా వద్ద ఒక్క ప్రమాదం కూడా జరగలేదని ఆయన గుర్తు చేశారు

శాంతిభద్రతలకు విఘాతం కలిగించోద్దు :ఎస్పీ

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

కొత్త సంవత్సరం వేడుకల పేరుతో శాంతిభద్రతలకు విఘాతం కలిగించోద్దని . ప్రజల సాధారణ జీవనానికి భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరి స్తామని జిల్లా ఎస్పీ ఆర్ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మీడియాతో మాట్లా డుతూ కొత్త సంవత్సరం వేడుకల పేరుతో శాంతిభద్రతలకు విఘాతం కలిగించడాన్ని తీవ్రంగా పరిగణిస్తామని వారు హెచ్చరించారు. నేటి సాయంత్రం నుండే పోలీస్ పెట్రోలింగ్ బృందాల గస్తీ ఏర్పాటు చేశామన్నారు.జాతీయ రహదారి మొదలు గ్రామీణ ప్రాంతాలను కలుపుకుని రోడ్లపై తనిఖీలు ఉంటాయని తెలిపారు.పెద్ద శబ్దంతో కూడిన మైకులు ఏర్పాటు చేయడం, దురుసుగా, ప్రమాదకరంగా, పరిమితికి మించిన ప్రయాణీకులతో వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరు పరుస్తామన్నారు. యువత, పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వరాదని, ఇటువంటి విషయాల్లో కుటుంబ సభ్యులపై కూడా చర్యలు తప్పవని తెలిపారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలో గుండ్ల పొట్లపల్లి గ్రామనికి చెందిన వడ్ల ఆంజనేయులు(58) అనారోగ్యంతో మరణించారు. ఈ విషయాన్ని అభిమన్యు యువసేన సభ్యులు టీఆర్ఎస్ పార్టీ యువనేత దొండ్లపల్లి ఎంపిటిసి చించోడ్ అభిమన్యు రెడ్డి గారికి తెలిపారు. వెనువెంటనే వారి వృత్తి పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించి అంత్యక్రియలు ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. .ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రమేష్, మాజీ సర్పంచ్ జీవుల బ్రహ్మచారి, వేమారెడ్డి, టిఆర్ఎస్ మహిళలు సుజాత,శంకరమ్మ,లక్ష్మమ్మ, శివమ్మ,నాయకులు,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

అభ్యాస సామాగ్రి మేళా ప్రారంభం



నవతెలంగాణ- బాలానగర్.

బాలానగర్ మండల కేంద్రంలోని గర్ల్స్ హై స్కూల్ , జూనియర్ కాలేజ్ వసతి గృహం పాఠశాలలో శనివారం జరిగిన అభ్యాస సామాగ్రి మేళా ను మండల మండల విద్యాధికారితో కలిసి గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి తిరుపతి ప్రారంభించారు.మండలానికి సంభందించిన ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు,ఉడిత్యాల పెద్ద రేవెల్లి బాలానగర్ హెడ్మాస్టర్లు పాల్గొన్నారు.

కుత్నేపల్లికి బీటీ రోడ్డు మంజూరు

నవతెలంగాణ- రాజాపూర్

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గారికి, దొండ్లపల్లి ఎంపీటీసీ చించోడు అభిమన్యు రెడ్డి గారికి కృతజ్ఞతలు వ్యక్తం చేసిన గ్రామపంచాయతీ పాలకవర్గం.కుత్నేపల్లి గ్రామానికి నూతనంగా బీటీ రోడ్డు మరియు గ్రామపంచాయతీ భవనము సాంక్షన్ చేసినందుకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గారికి, యువ నాయకులు అభిమన్యురెడ్డి గారికి కృతజ్ఞతలు. మాకు ఎల్లవేళలా ప్రతి పనిలో సహాయం మరియు మార్గ నిర్దేశకం చేయుచున్న అభిమన్యురెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. కుత్నేపల్లి - బోడగుట్ట గ్రామపంచాయతీ పరిధిలో సీసీ రోడ్లు, డ్రైన్స్, రోడ్డుకు బాటలు, యూత్ బిల్డింగ్ తదితర మరెన్నో పనులను తన సొంత డబ్బులతో చేయిస్తున్న చించోడు అభిమన్యురెడ్డి గారికి కుత్నేపల్లి - బోడ గుట్ట సర్పంచ్ సేవ్య నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.



ప్రజల పక్షాన నవతెలంగాణ

- నూతన క్యాలెండర్ ఆవిష్కరణలో మంత్రి నిరంజన్ రెడ్డి

నవ తెలంగాణ - వనపర్తి

వాస్తవ పరిస్థితులను నిర్భయంగా రాస్తూ ప్రజల పక్షాన నవతెలంగాణ నిలబడుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. 2023 నూతన సంవత్సర క్యాలెండర్ను ఎమ్మెల్యే క్యాప కార్యాలయంలో శనివారం సాయంత్రం మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పత్రికను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మీడియా విలువలను కోల్పోకుండా నూతన పోకడలను అర్థం చేసుకొని ముందుకు సాగాలన్నారు. జరుగుతున్న అభివృద్ధిని, మంచి చెడులను ప్రజలకు ఎప్పటికప్పుడు చేరవేయాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక



కౌన్సిలర్లు అంగ్లం తిరుమల్, బండారు కృష్ణ, ఆ నాయకులు నందిమల్ల శ్యామ్, డానియల్, నవ తెలంగాణ సిబ్బంది బి.బాబు, రిపోర్టర్లు జె. రాము, జి. మైకేల్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన వద్దిపర్తి పద్మాకర్ అష్టావధానం



నవతెలంగాణ-మహబూబ్ నగర్

తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ పాలమూరువారి ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లో గల శివానందాశ్రమంలో శనివారం త్రిభాషా మహాసహస్రావధాని వద్దిపర్తి పద్మాకర్ అష్టావధాన కార్యక్రమం సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు రావూరి వనజ, జి. శాంతా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వద్దిపర్తి పద్మాకర్ 1247వ అష్టావధానం అద్యంతం అత్యద్భుతంగా ఇప్పటికే 14 శతావధానాలను 1246 అష్టావధానాలు చేశారని తెలిపారు. తెలంగాణ మహిళా సాహిత్య, సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో 1247వ అష్టావధానం చేస్తున్నందుకు ఆనందంగా ఉందని కార్యవర్గ సభ్యులు పృచ్ఛకులు పేర్కొన్నారు. అవధాన సంచాలకులుగా అవధాన వికాస పరిషత్ వ్యవస్థాపకులు శ్రీమరుమాముల దత్తాత్రేయశర్మ, సభాధ్యక్షులుగా జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి వ్యవ హరించారు. గౌరవ అతిథులుగా ప్రముఖ న్యాయవాది మనోహర్ రెడ్డి, జాతీయ కవి డా. పొద్దుటూరి ఎల్లారెడ్డి, జాతీయ తెలుగు సాహిత్యపీఠం అధ్యక్షులు డాక్టర్ నలవోలు నరసింహారెడ్డి, డా.వెలదండ సత్యనారాయణ, రాధాశ్రీ తదితరులు హాజరయ్యారు. అష్టావధాన కార్యక్రమంలో అవధాన పండితులే పృచ్ఛకులుగా పాల్గొంటున్నారని చుక్కాయపల్లి శ్రీదేవి, రావూరి వనజ, జి.శాంతారెడ్డి, మేకల అనురాధ మరియు కార్యవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి కవులు మూర్తి శ్రీదేవి, డా.బలస్వామి,గన్నోజు శ్రీనివా సాచారి పద్మావతి,ప్రాణేశు, రవికుమార్ ,జెవీ.కుమార్,కృష్ణకుమార్ తదితర సాహిత్యాభినులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ పోరాడండి : సీఐటీయూ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కే గోపాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి కోరారు. శనివారం సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశం దీప్లా నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర సీనియర్ నాయకులు కిల్లే గోపాల్, సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ జిల్లాలో కార్మిక వర్గం ఎన్నో సమస్యలను ఎదుర్కొంటుందని కేంద్ర ప్రభుత్వ విధానాల ఫలితంగా స్కీం లను ఎత్తివేడం, స్వచ్ఛంద సంస్థలకు అప్పగించాలనే నిర్ణయం చేసిందన్నారు. దీనికి వ్యతిరేకంగా స్కీం వర్కర్లైన ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజనము ఏలు ఫీల్డ్ అసిస్టెంట్లు సాక్షర భారత్ కార్మికులు స్వచ్ఛ కార్మికులు తదితర 72 స్కీములకు మంగళం పాడాలనే కేంద్ర బిజెపి విధానాలను నిరసిస్తూ జనవరి 6న ఎంపీల ఇళ్ల ముట్టడి కార్యక్రమం అన్ని మండల కార్యాలయంలో నిరసన ప్రోగ్రాము చేపట్టామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మోటార్ రంగంలో పనిచేసే ఆటోలారీ, జీపు, డీసీఎం లో కార్లు మ్యాక్సీలు తదితర డ్రైవర్ల కోసం ఆందోళన ప్రారంభించామన్నారు. అలాగే అసంతరంగాల్లోనే కార్మికులందరికీ సమగ్ర చట్టం చేయాలని మిషన్ భగీరథ కార్మికులకు పెండింగ్ వేతనాలు బోనస్ చెల్లించాలని వేధింపులు ఆపాలని పోరాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోనెల రాములు వరద గాలన్న, తిరుమలయ్య, రాజు, ఫకీరయ్య, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు పుష్పలత ,వివోఏల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంజుల రమేష్ వర్షియా బేగం చంద్రకాంత్, వేణుగోపాల్ ,వి కురుమూర్తి పాల్గొన్నారు..



రాష్ట్ర ప్రభుత్వం పనితీరుపై కాంగ్రెస్ సర్పంచులు నిరసన

నవ తెలంగాణ మహమ్మదాబాద్

రాష్ట్ర ప్రభుత్వం పనితీరు మార్చుకోవాలని ఉమ్మడి గండేడ్ మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు శనివారం నంచర్ల గేట్ లో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సర్పంచులు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేఎం నారాయణ మాట్లాడుతూ. గ్రామపంచాయతీలో చేసిన పనులకు సకాలంలో బిల్లులు సకలం లో రావడంలేదని అప్పులు చేసి వడ్డీలు కట్టలేక రాష్ట్రంలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సర్పంచులు బాధలు అర్థం చేసుకొని సరైన టైంలో బిల్లులు వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈ రాములు,సర్పంచులు కే యం అనసూయ నారాయణ, ప్రభాకర్ రెడ్డి, పుల్లారెడ్డి, జితేందర్ రెడ్డి, దేవి బాయ్,శంకర్ నాయక్, లక్ష్మీదేవి మండల కాంగ్రెస్ నాయకులు మాచారం రాఘవేందర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..



విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ- మహమ్మదాబాద్

మండల కేంద్రంలోని న్యూ బ్రిలియంట్ పాఠశాలలో శనివారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యా యులుగా మారితోటి విద్యార్థులకు పాటలు బోధించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ గా ప్రజ్ఞాంజలి,డీఈవో రోహిత్,ప్రిన్సిపాల్ ఆర్యన్‌లు తోటి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మరి పాటలు బోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పా ండెంట్ వనంపల్లి చెన్నారెడ్డి మాట్లాడుతూ విద్యా ర్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ప్రతిభ కన బరచాలి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తన లో ఉన్నటువంటి సృజనాత్మకతను విద్యార్థులకు పంచే అవకాశం అలాగే విద్యార్థులలో ఆత్మవిశ్వాసం మెరుగుపడుతుందన్నారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయుడు ప్రసాద్, రాజు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తల్లిదండ్రులు ప్రజా సంఘా నాయకులు , ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



డీజే లకు అనుమతి లేదు :ఎస్సైలు

నవతెలంగాణ -బాలానగర్



నూతన సంవత్సరం 2023 వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని బాలా నగర్ ఎస్సై జయ ప్రసాద్. రాజా పూర్ ఎస్ఐ వెంకట్ రెడ్డి మండల ప్రజలకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేశామని వివరించారు. ఈ సందర్భం గా బాలానగర్ ఎస్ఐ జయప్రసాద్ రాజాపూర్.స్ఐ వెంకట్ రెడ్డి నవ తెలంగాణ తో మాట్లాడుతూ..బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరమని చెప్పారు. అలాగే త్రిబుల్ రైడింగ్ చేస్తే బండిని సీజ్ చేస్తామని స్పష్టం చేశారు.అలాగే మద్యం సేవించి వాహనం నడిపోద్దని హెచ్చరించారు. డీజే లకు అనుమతి లేదని ఎవరైనా డీజేలు పెడితే శిక్షార్హులు అవుతారని స్పష్టం చేశారు.అనుక్షణం పోలీసులు అప్రమత్తతతో ఉంటారని ప్రశాంతంగా న్యూ ఇయర్ వేడుకలను జరుపుకోవాలని ఈ సందర్భంగా బాలానగర్ ఎస్ఐ జయప్రసాద్. రాజాపూర్ ఎస్ఐ వెంకట్ రెడ్డి యువకులకు, మండల ప్రజలకు సూచించారు.

అయ్యప్ప స్వామి పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు : ఎమ్మెల్యే

నవతెలంగాణ- బాలానగర్



రెండు రోజుల క్రితం అయ్యప్ప స్వామిపై ఓయూ విద్యార్థి భైరి నరేష్ అనుచిత వ్యాఖ్యలపై జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి శనివారం స్పందించారు. హిందు దేవుళ్ళ పై అనుచిత వ్యాఖ్యలు చేయటం సరికాదని అన్నారు. సమాజంలోని వ్యక్తులు ఇతర మతస్తుల మనోభావాలు దెబ్బతీసేలా, వారిని రెచ్చగొట్టేలా మాట్లాడకూడదని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ఇటువంటి మత విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలను సహించబోమని స్పష్టంచేశారు. ఇతరుల మనోభావాలు దెబ్బతీసేలా ఎవరు మాట్లాడినా, వ్యవహరించినా సరే ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తెలిపారు. .

విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- ఆత్మకూరు



ఆత్మకూరు పట్టణంలో అమరచింత పట్టడానికి చెందిన ఏసన్న కుమారుడు ప్రవీణ్ ఎంబీబీఎస్ సీటు సాధి ంచాడు. ఆర్థికంగా ఇబ్బందులు ఉండటంతో ప్రవీణ్‌గారి తండ్రి ఏసన్న1980-82 సంవత్సరంలో ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసించినాడు. ఏసన్న మిత్రులు అతని కుమారుడు వైద్య విద్యకు 50 వేల ఆర్థిక సహాయం అందించేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అభివృద్ధి అధికారిని నిషిత, ఎన్.వి.రామన్ విద్యాసంస్థ అధినేత చైర్మన్ మొగిలి శ్రీధర్, గౌడ్ ద్ అలీ, కే .బాలరాజు, లక్ష్మీనారాయణ, మణివర్ధన్, రెడ్డి ప్రభాకర్ రావు పాల్గొన్నారు

భైరి నరేష్‌ను కఠినంగా శిక్షించాలి

- ఎస్సైకి అయ్యప్ప స్వాములు వినతి

నవతెలంగాణ-రాజాపూర్



హిందూ దేవుళ్ళ పై అనుచిత వాక్యాలు చేసిన అయ్యప్ప స్వాములను కించపరిచే విధంగా మాట్లాడిన భైరి నరేష్ పై చట్టపరంగా శిక్ష పడేలా చర్య తీసుకోవాలని రాజాపూర్ మండల అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

మహమ్మదాబాద్ : భైరి నరేష్ ను వెంటనే అరెస్టు చేసి పీడీ యాక్ట్ నమోదు చేయాలని శనివారం మండల కేంద్రంలోని మహబూబ్నగర్, తాండూర్ జాతీయ రహదారిపై ఉమ్మడి గండిడ్ మండల అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి సభ్యులు, హిందూ వాహిని నాయకులు, ఆందోళన నిర్వహించారు. కార్యక్రమంలో ఉమ్మడి గండిడ్ మండల అయ్యప్ప స్వాములు, తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి అండగా సీఎం సహాయనిధి

నవ తెలంగాణ- కొత్తకోట

బాధిత కుటుంబాలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉందని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి అన్నారు. శనివారం కొత్తకోట మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన మదుగం చంద్రశేఖర్ తండ్రి మదుగం నాగబిచ్చన్న పేగు సంబంధిత ఆపరేషన్ కు సంబంధించి లక్ష యాభై వేల రూపాయల ఎల్ఓసిని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి బాధితులకు అందజేశారు.గతంలో 6స సం"ల క్రితం కూడా మదుగం చంద్రశేఖర్ కు లక్ష ముప్పై వేల రూపాయల ఎల్వోసిని అందజేశారు.కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బాధితునికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ- కొత్తకోట



హైదరాబాద్‌లో గలవెల్‌నెస్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న. దేవరకద్ర నియోజక వర్గంలోని కొత్తకోట మున్సి పాలిటీ కేంద్రానికి చెందిన టీఆర్ఎస్ పట్టణ మైనార్టీ అధ్యక్షులు ఆర్ఎంపి డాక్టర్ సాజిద్ అలీని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పరామర్శించి 20వేలు ఆర్థికసాయం చేశారు. అనంతరం చికిత్స పొందుతున్న తీరును తెలుసుకొని మనో ధైర్యం ఇచ్చారు.

5వేల ఎకరాలకు సాగునీరు

- జాగీర్దార్ కాల్వకు నీటి విడుదల
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవ తెలంగాణ- వనపర్తి

జాగీర్ దార్ కాలవ ద్వారా 5000 ఎకరాలకు సాగునీరు అందుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం గోపాల్పేట మండలం బుద్దారం గ్రామంలో జాగీర్ దార్ కల్వకు సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎత్తయిన ప్రాంతాలకు ప్రత్యేక ప్రణాళికతో సాగునీరు అందిస్తామని తెలిపారు.చుట్టూ నీరున్నా పొలాలకు నీరందక రైతులలో నిరాశ ఉండేదని తెలిపారు.రైతుల విజ్ఞప్తి మేరకు అడవిలో నీటికి అడ్డుకట్ట వేసి నీటి మళ్లింపు చర్యలు చేపట్టామన్నారు. 4.5 కిలోమీటర్ల మేర కాలువ తవ్వి సాగునీటి వసతి కల్పన చేసినట్లు మంత్రి తెలిపారు. రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని వందేళ్ల క్రితం నాటి జాగీర్దార్ కాలువకు పునరుజ్జీవం కల్పించినట్లు మంత్రి తెలిపారు. 4.5 కిలోమీటర్ల జాగీర్దార్ కాలువ కింద .. నాలుగు వేల ఎకరాలకు సాగునీరు అందనున్నాయని తెలిపారు. కాలువ కింద భూమి కోల్పోయిన రైతులందరికీ త్వరలో పరిహారం ఇప్పిస్తామని, ఈ కాలువతో బుద్దారం, పొలికెపాడు, చెన్నూరు గ్రామాలు, నాలుగు తండాలు, గోపాల్ పేట శివారు రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు.కాలువ పక్కన ఉన్న రైతులు కాలువ కోసం కేటాయించిన భూమిని సాగు చేయొద్దు అన్నారు.రైతే తెలంగాణ ప్రభుత్వ తొలి ప్రాధాన్యం ఇస్తూ సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరాకు నీరు అందిస్తుందన్నారు.ఎనిమిదేళ్లలో తెలంగాణ గ్రామాలలో మార్పు మొదలయిందన్నారు. భవిష్యత్ లో దేశానికి దిక్సూచిలా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా రైతుబంధు రైతుల ఖాతాలలో జమ, రైతుభీమా పథకం, సాగునీటి వసతులపై రైతులతో వేరుశెనగ పొలంలో మంత్రి మాటామంతి నిర్వహించారు.





అధ్యాపకులు నిరంతరం అధ్యయనం చేయాలి : మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ వనపర్తి : అధ్యాపకులు నిరంతరం అధ్యయనం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.గోపాల్ పేట మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల రేవల్లి, గోపాల్ పేట మండలాల స్థాయి బోధనాభ్యసన సామాగ్రి మేళాలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థులకు విషయం నేరుగా అర్థమయ్యేలా చెప్పాలన్నారు. ఎప్పటికప్పుడు టీచింగ్, లర్నింగ్ టెక్నిక్ లను అందిపుచ్చు కోవాలన్నారు. విద్యార్థుల అవగాహన, సంగ్రహణ శక్తిని బట్టి బోధన ఉండాలన్నారు. వెనకబడిన విద్యార్థులను గుర్తించి వారి మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. విద్యా శాఖలో తొలిమెట్టు కార్యక్రమం అభినందనీయమని మంత్రి చెప్పారు. ఇంటర్, డిగ్రీ స్థాయిలో కూడా ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టాల్సిన ఆవశ్యకత ఉన్నదన్నారు. ఉన్నత చదువులు చదివిన వారిలో కూడా ప్రాథమిక అంశాల మీద అవగాహన ఉండడం లేదన్నారు. ఆయా రంగాలలో అందివస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలన్న కసి, పట్టుదల పెరగాలన్నారు. ప్రాథమిక స్థాయిలోనే రాబోయే తరాలకు బలమయిన పునాదులు పడాలన్నారు. సాధించాల్సిన లక్ష్యం పట్ల ఆత్మవిశ్వాసం ఉండాలన్నారు. ప్రతి పదివేల మందికి సగటున 44 మంది వైద్యులు ఉండాలన్నారు. ఈ సగటున అమెరికాలో కూడా వైద్యులు లేరన్నారు. దేశంలో కేరళలో ప్రతి పదివేల మందికి 40 మంది వైద్యులున్నారని మంత్రి గుర్తు చేశారు. భవిష్యత్లో ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా ఉండబోయేది తెలంగాణ రాష్ట్రంలోనేనని భరోసా ఇచ్చారు. పాలనలోనే కాదు అన్ని రంగాలలో దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్పేట రేవల్లి మండలాల ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

అందరూ బట్ట సంచులనే ఉపయోగించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



నవతెలంగాణ -వనపర్తి

పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్లాస్టిక్ కవర్లను నిషేధించి, బట్ట సంచులను ఉపయోగించే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులకు సూచించారు. శనివారం వనపర్తి పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయ ఆవరణలో ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై వర్తక సంఘ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలో ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నిరోధిస్తూ, ప్లాస్టిక్ కి బదులుగా తొలిసారి కేంద్ర ప్రభుత్వ సంస్థ డిఆర్‌డిఓ రూపొందించిన బయో డిగ్రేడబుల్ (మొక్కజొన్నతో తయారైన) కవర్లను వినియోగించాలని ఆయన తెలిపారు. డిఆర్‌డిఓ. శాస్త్రవేత్త డాక్టర్ వీరభద్రం ప్లాస్టిక్ నిషేధంపై ప్రత్యేక అవగాహన కల్పించారు.

ట్రాక్టర్ యజమానులకు హెచ్చరిక

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి, పానగల్, గోపాలపేట, వీపనగండ్ల, రేవల్లి, చిన్నంబావి మండలాల ట్రాక్టర్ యజమానులు, ట్రాక్టర్ డ్రైవర్ లకు వనపర్తి సీ బి ప్రవీణ్ కుమార్ శనివారం హెచ్చరిక జారీ చేశారు. మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో నిర్మాణం చేపట్టిన సీసీ రహదారులు, బీటీ రహదారుల మీదకు కేజీ వీల్స్ వేసుకుని ట్రాక్టర్లను తీసుకురావద్దని సూచించారు. కేజీ వీల్స్‌తో రోడ్లపైకి రావడం వల్ల రోడ్లు దెబ్బతింటాయన్నారు.దాంతో రహదారులు దెబ్బతిని ప్రయాణికులకు ఇబ్బందులు ఏర్పడతాయని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి ఎవరైనా కేజీ వీల్స్ ధరించిన ట్రాక్టర్లను రోడ్ల మీదకు తీసుకు వస్తే రూ.10 వేలు జరిమానా విధిస్తామని ఆయన హెచ్చరించారు. కేజీ వీల్స్ తో ఎక్కడైనా రోడ్లపై ట్రాక్టర్లు తిరిగితే తమకు సమాచారం ఇవ్వాలని ఆయన యువతకు సూచించారు.

జిల్లా ప్రజలకు ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు



వనపర్తి : నూతన సంవత్సరం - 2023 సం. లోకి అడుగు పెడుతున్న సందర్భంగా వనపర్తి జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు, పాత్రికేయులకు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష శనివారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2023 నూతన సంవత్సరంలో ప్రజలు సరికొత్త ఆలోచనలు, ఆశలు,ఆశయాలు, లక్ష్యంతో ముందుకు వెళ్లాలని ఆమె అన్నారు. ఇటీవల ఉద్యోగ ప్రకటనలు వెలువడ్డాయని, నిరుద్యోగ యువత జీవితంలో స్థిరపడుటకు చక్కటి అవకాశమని, కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలని ఆమె అన్నారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని కోరుకుంటూ జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఆశయాలతో, లక్ష్య సాధనతో జిల్లాను అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్లాలని, అధికారులు సమన్వయంతో పనిచేయాలని, సుఖ, సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆమె అన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం



వనపర్తి : నిస్వార్థ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లా రెడ్ క్రాస్ సమన్వయంతో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం అయిందని జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ ఖాజా కుతుబుద్దీన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రక్తదాన శిబిరాన్ని జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ ప్రారంభించారని తెలిపారు. నిస్వార్థ సంస్థ నూతన ఆఫీస్ భవనం ప్రారంభించి, 50 మంది యువకులను రక్తదానం చేసేందుకు ప్రోత్సహించడం అభినందనీయమని జిల్లా అదనపు కలెక్టరు తెలిపారు. రక్తదాన శిభిరములో జిల్లా రెడ్ క్రాస్ కన్వీనర్ ఆర్.రాజేంద్రకుమార్ 16వ సారి రక్తదానం చేశారని తెలిపారు. కార్యక్రమములో జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ ఖాజా ఖుతుబుద్దీన్, నిస్వార్థ స్వచ్ఛంద సంస్థ కమిటీ సభ్యులు ప్యారసాని అరవింద్, పి.సంతోష్, సి.రమేష్, పి.నరేష్‌కుమార్ ఎ మంజునాథ్, .ప్రేంకుమార్, ఎస్కే. మాలిక్, గౌరీ శంకర్, సూపర్‌వైజర్ లక్ష్మీపతి, సాంకేతిక నిపుణులు సంతోష్‌కుమార్, ఎస్ కె మహమూద్, ఎస్ ఎన్ సరిత, ఫిరోజ్, ఇష్తేకర్ అలీ తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

టిఎల్ఎమ్ అమలుకు ప్రత్యేక గ్రాంటును మంజూరీ చేయాలి



వనపర్తి : ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో అమలు పరుస్తున్న "తొలిమెట్టు" కార్యక్రమంలో బోధ నోపకరణలు, టిఎల్ఎమ్ తయారీకి ప్రత్యేక గ్రాంటును మంజూరు చేయా లని టియస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవిప్రసాద్ గౌడ్, డి కృష్ణయ్య లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం శనివారం యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో బోధనోపకరణలు తయారు చేసి వినియోగించడానికి ప్రతీ ఉపాధ్యాయుడికి ప్రత్యేకంగా గ్రాంట్స్ మంజూరు అయ్యేవని, కొన్నేళ్లుగా పాఠశాల నిర్వహణ గ్రాంటు పేరిట నిధులిస్తున్నప్పటికీ వాటి విని యోగానికి వివిధ నిబం ధనలు న్నాయన్నారు. పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలో భౌతిక, జీవశాస్త్రం పరీక్షలను రెండు రోజులు నిర్వహించా లన్నారు.

వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్ల పంపిణీ

అమరచింత

మాజీ అడ్వకేట్ జనరల్ హైకోర్టు న్యాయవాది దేశాయి ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకలను డిఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహి ంచారు. శనివారం అమం ^చింత మండల కేంద్రం లోని దేశాయి ప్రకాష్ రెడ్డి స్వగృహంలో డి ఎం ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రజా ప్రతి నిధులు 68వ జన్మదిన వేడుక^ల్లో కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక^మంలో అమరచింత ఆత్మకూర్ ఎస్సైలు శివ, నాగేశ్వర్ నాయుడు, పుట్ట మహేష్ గౌడ్, బీఆర్ఎస్ ప్రతి నిధులు పాల్గొన్నారు.

గుడిసెల భూ పోరాటంలో సంబరాలు



అమరచింత : అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని దుంపాయి కుంటలో గుడిసెల భూ పోరాటంలో మహిళలు వారు నిర్మించుకున్న తడకల గుడిసెల దగ్గర ముగ్గులతో బొడ్డెమ్మలతో ఆటపాటలుతో శనివారం సంబరాలు నిర్వహించారు. లబ్ధిదారులు ఇల్లు లేని నిరుపేదలు 116 రోజులుగా నిరసనతో దీక్షలు చేస్తూ మాకు ఇచ్చిన పట్టాలకు పొజిషన్ హద్దులు చూపించాలని డిమాండ్ చేశారు. ఇంట్లో నిర్మించుకునేందుకు అందులోనే ఐదు లక్షల రూపాయలను ప్రభుత్వం ఇవ్వాలని నిరుపేదలు రాత్రి పగలు వంట వార్పు బీడీలు మిగతా పనులు అక్కడే చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. రాత్రి అయితే చాలు బొడ్డెమ్మలతో కోలాటాలతో ఒక పండుగ వాతావరణం దగ్గర సంతరించుకుందని అమరచింత ప్రజలు అనుకుంటున్నారు. అధికారులు తక్షణమే స్పందించి అరులైన లబ్ధిదారులకు సర్వే చేయించి పొజిషన్ హద్దులు చూపించి ఇల్లు నిర్మించి ఇవ్వాలని వారు ప్రభుత్వానికి కోరారు. వారికి అండగా సీపీఐ(ఎం) అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జీఎస్ గోపి, బి వెంకటేష్, ఏ బుచ్చన్న, అనంతమ్మ ,కాకి శ్రీను, లక్ష్మణ్ లబ్ధిదారులు పలువురు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ నాయకుల అక్రమ అరెస్ట్

పెబ్బేరు : తెలంగాణ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు నియామకాల అవకతవకల పై శనివారం రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కె.శివసేన రెడ్డి ఆధ్వర్యంలో చలో ప్రగతి భవన్ కు పిలుపునిచ్చారు. ఈ ప్రగతి భవన్ ముట్టడికి బయలుదేరిన పెబ్బేరు మండల యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులను ఉదయం 5 గంటలకు తమ నివాసాల వద్ద అరెస్టు చేసి పోలీస్ స్టేషనుకు తరలించారు. యువకుల భవిష్యత్తు కోసం యూత్ కాంగ్రెస్ పోరాటం చేస్తుంటే ప్రభుత్వం అరెస్టులతో అణచివేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టౌన్ యుత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రణధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-కోఆర్డినేటర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమాల్లో భాగంగా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు టీ తులసిరాజుతో పాటు పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఆయన శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు నియామకాలు జరుగుతున్నటువంటి అవకతవకలను పరిష్కరించాలని చలో ప్రగతి భవన్ ముట్టడి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు. . కార్యక్రమంలో భాగంగా ప్రగతి భవన్ దగ్గర పోలీసులు అరెస్టు చేసి పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారని ఆయన పేర్కొన్నారు.

వికలాంగుడికి పింఛన్ పత్రం అందజేత

ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణంలోని మునిసిపాలిటీ కేంద్రంలో పదో వార్డుకు చెందిన రషీద్‌కి నూతనంగా మంజూరైన వికలాంగుల పింఛన్ మంజూరు పత్రం, కార్డు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్, కమిషనర్ బి.ఎన్.కే ,రమేష్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, మరియు కౌన్సిలర్లు పోషన్న మండల రామకృష్ణ మోషన్ మాజీ వార్డు మెంబర్ గడ్డమీద శ్రీనివాసులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు ,బెడ్లు పంపిణీ..



ఆత్మకూర్ : ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో మాజీ అడ్వకేట్ జనరల్ సీనియర్ హైకోర్టు న్యాయవాది దేశ ప్రకాష్ రెడ్డి జన్మదిన సందర్భంగా రోగులకు పండ్లు ,బెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలంపాష, సర్దార్ బేగ్, డాక్టర్ నహీద్ ఫాతిమా, జూనియర్స్ రెడ్ క్రాస్ వనపర్తి జిల్లా కోఆర్డినేటర్ ఎం .శ్రీనివాసులు, ల్యాబ్ టెక్నీషియన్, భారతీయుడు ,మెడికల్ రఘు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పోటీలకు బయలుదేరిన కబడ్డీ జట్టు

ఆత్మకూరు : తెలంగాణ రాష్ట్ర జట్టు జనవరి 1 నుంచి 3 వరకు తమిళనాడులోని మధురైలో ఫెడరేషన్ కప్ మహిళల జూనియర్ గవర్నమెంట్ కు రాష్ట్రం నుంచి కబడ్డీ జట్టు బయలుదేరరని వనపర్తి కబడ్డీ జిల్లా కార్యదర్శి డాక్టర్ రాము తెలిపారు.ఈ సందర్భంలో రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ రథసారథి జగదీశ్వర్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర జట్టు సీనియర్ ఫెడరేషన్ చాలా సంతోషకర విషయం అని క్రీడాకారులు పాల్గొని రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శి రవికుమార్, వనపర్తి జిల్లా కార్యదర్శి డా.రాము,సూర్యాపేట జిల్లా కార్యదర్శి నామ నరసింహారావు, క్రీడాకారులు పాల్గొన్నారు.

'ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాల పనులు పూర్తి చేయాలి '

నవ తెలంగాణ- వనపర్తి

ప్రభుత్వం చేపడుతున్న పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాల పనులను వెంటనే పూర్తి చేయాలని పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అధికారులకు ఆదేశించారు. శనివారం ఐ డి ఓ సి సమావేశం మందిరంలో పంచాయతీరాజ్ శాఖ సెక్రటరీ, డైరెక్టర్లతో కలిసి ఆయన పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు, వైకుంఠ ధామాలు, సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణ, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకుంఠ ధామాలకు అవసరమైన విద్యుత్తు, త్రాగునీరు, తదితర సౌకర్యాలను వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. హరితహారం కింద ఏర్పాటుచేసిన పల్లె ప్రకృతి వనాలు, తెలంగాణకు క్రీడా ప్రాంగణాలు, వైకుంఠధామాలలో సౌకర్యాల ఏర్పాటు, సెక్రిగేషన్ షెడ్ల నిర్మాణం, తడి చెత్త పొడి చెత్త సేకరణ, పారిశుద్ధ్య పనులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. వీటికి అవసరమైన నిధులు గ్రామపంచాయతీలో అందుబాటులో ఉన్నాయని, చెక్కులు పెండింగ్ లేకుండా ఎస్‌టిఓ. ద్వారా పిఎఫ్.ఎంఐఎస్. చెల్లింపులు వెంటనే చేయాలని ఆయన ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) ఆశీస్ సంగ్వన్, జడ్పీసీఈవో వెంకట్ రెడ్డి, డీపీఓ సురేష్, డిఆర్‌డిఓ. నరసింహులు, డిఎల్‌పిఓ, ఎంపీ వోలు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీల సంఘం బలోపేతానికి కృషి చేయాలి: జయలక్ష్మి

నవతెలంగాణ -వనపర్తి



తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్‌లో గతంలో పనిచేసిన సీనియర్ నాయకులు కవిత రమాదేవి, భాగ్యలక్ష్మిమళ్లీ మాతృ సంస్థల్లో చేరారు. వారిని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జయలక్ష్మి సమక్షంలో సీఐటీయూ కండువాలు కప్పి సంఘంలోకి ఆహ్వానించారు. వారితో పాటు మరో 15 మంది సంఘంలో చేరారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ టి ఎన్‌జిఓ సంఘం సీనియర్ నాయకులు కవిత, రమాదేవి, భాగ్యలక్ష్మి తదితరులు తిరిగి మాతృ సంస్థలో చేరడం సంతోషంగా ఉందన్నారు. నేడు అందరు ఒక్కటిగా ఉన్నారని తెలిపారు. వనపర్తి జిల్లాలో సీఐటీయూ, అంగన్వాడి యూనియన్ జిల్లా సీనియర్ నాయకులుగా పనిచేసిన బి. కవిత, పెద్దామండడి రామా దేవీ, కడుకుంట్ల భాగ్యలక్ష్మి తదితరులతో సంఘం బలమైన ఉద్యమాన్ని నిర్మించిందన్నారు. మళ్లీ నాయకులు తిరిగి రావడం హర్షించదగ్గ విషయమన్నారు .సిఐటియు మాతృ సంస్థ అని, ఐక్యత కోసం కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడే సంఘం సిఐటి యు తప్ప వేరే లేదని తెలిపారు. బి. కవిత,రమాదేవి, భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కొన్ని అనివార్య కారణాలవల్ల సీఐటీయూ నుండి వీడి టి.ఎన్.జి ఓ సంఘంలో చేరి కొంతకాలం పనిచేశామన్నారు. కానీ బలమైన పోరాటాలు నిర్వహిస్తున్న, కార్మికుల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తున్న సీఐటీయూ తమకు ఆదర్శంగా ఉందన్నారు. ఇలాంటి పోరాట సంఘం మరోటి లేదని వారు అభిప్రాయపడ్డారు. కావున సీఐటీయూ మళ్లీ తిరిగి చేరామని కవిత, రామాదేవి, భాగ్యలక్ష్మి తదితరులు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు, అధ్యక్షులు మండల రాజ్కు, నాయకులు పాల్గొన్నారు..

అట్రాసిటీ నమోదు చేయకపోతే ధర్నా చేపడతాం : టిఎమ్మార్పీఎస్

నవ తెలంగాణ- చిన్నంబాయి



మండల కేంద్రంలో దళిత జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేసి ఆగౌరవ పరిచిన రిపోర్టర్ బత్తుల భాను ప్రకాష్ గౌడ్ పై చట్టరీత్య ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని తెలంగాణ మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు మీసాల రాము మాదిగ డిమాండ్ చేశారు.శనివారం వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ ల పై భౌతిక దాడులు చేస్తున్న ప్రతి ఒక్కరికి బుద్ధి చెప్పడానికి రక్షణగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నిలిచిందని, ఇది బడుగు బలహీన వర్గాలకు రక్షణ కవచంగా ఉండడం అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కుగా పరిగణించాలన్నారు. చిన్నంబావి మండలంలో దళిత జర్నలిస్టులుగా పని చేస్తున్న 8 మంది దళిత జర్నలిస్టుల పై వారి కుటుంబాలపై చెప్పరాని భాషలో అనుచిత వ్యాఖ్యలు చేసి కులం పేరుతో దూషించి చర్మం వలిచి చెప్పులు కుట్టించుకుంటానంటూ గత నాలుగు రోజుల క్రితం వ్యక్తిగత దూషణలు చేస్తూ.. ఉన్న సాక్షి దినపత్రిక రిపోర్టర్ బత్తుల భాను ప్రకాష్ గౌడ్ పై అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్మూరి రాములు మాదిగ, మాల మహానాడు నాయకులు సింగరిగల్ల బ్రహ్మం, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జి మంతాటి గోపి, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి బోరెల్లి జగదీష్, టిఎంఆర్పిఎస్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు చుక్క వెంకటస్వామి, కొల్లాపూర్ తాలూకా ప్రధాన కార్యదర్శి బోలే రాజగోపాల్, కొల్లాపూర్ మండల అధ్యక్షులు మల్లెల కురుమయ్య, కొప్పునూరు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు తలారి వెంకటేశ్వర్లు చారకొండ బాబు తదితరులు పాల్గొన్నారు.

రవాణా రంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి: సీఐటీయూ

నవ తెలంగాణ - కొత్తకోట



కొత్తకోట రవాణా రంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశారు. శనివారం కొత్తకోట మండల కేంద్రంలో తుఫాన్ డ్రైవర్లు ఆటో డ్రైవర్లు రవాణారంగా కార్మికుల సంఘర్షయాత్ర పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీని పరిరక్షించాలని మోటార్ వాహన చట్టం 2019లో సవరణలు చేయాలి కేరళ రాష్ట్రంలోని సవారి యాప్ తరహా యాప్ దేశవ్యాప్తంగా తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్టిసి కార్మిక ఉద్యమం పై ఆంక్షలు ఎత్తివేయాలి పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని పెంచిన ఓవర్ లోడ్ పెనాల్టీ తగ్గించి హైవేలపై ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్ల ఎత్తును తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలని ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. ఈనెల 5వ తేదీన కొత్తకోటకు తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రవాణా రంగ కార్మికుల సంఘర్ష యాత్ర వస్తుందని పట్టణంలోని అన్ని రంగాల ఆటో జీపు తుఫాన్ డీసీఎం మొదలగు కార్మికులు డ్రైవర్లు అందరు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎస్ వీరయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి శ్రీకాంత్ హాజరై ప్రసంగిస్తారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తుఫాన్ కురుమూర్తి ,ఉమా శంకర్, శివ, లక్ష్మణ్, వినోద్, ఆసిఫ్, శ్రీను, గోవిందు, ఆటో డ్రైవర్లు కురుమన్న, బాబు, రమేష్, ఆశీర్వాదం, మైనోదిన్, ప్రభాకర్, వెంకటేష్, ఆంజనేయులు, జి కురుమూర్తి యాదవ్, మహమూద్, దస్తగిరి, జానీ, చంద్రయ్య ఫిరోజ్, చంటి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో కదిలిన హిందూ సమాజం

కొత్తకోట : అయ్యప్ప సేవాసమితి వ్యవస్థాపకులు శ్రీ గోపాలకృష్ణ గురుస్వామి పిలుపుమేరకు శనివారం కొత్తకోట మదనాపురం అయ్యప్ప సేవా సమితి సభ్యులు కొత్తకోట హిందూ వాహిని సభ్యులు బైరి నరేష్ కు వ్యతిరేకంగా కొత్తకోట చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ గురుస్వామి మాట్లాడుతూ ఇటీవల కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని రావులపల్లి అనే గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న భైరీ నరేష్ అనే నాస్తిక సంఘం అధ్యక్షుడు హిందూ దేవతల గురించి హిందూ సమాజం గురించి ముఖ్యంగా అయ్యప్ప స్వామిని ఉద్దేశించి స్వామివారిని కించపరిచే విధంగా మాట్లాడుతూ శునకానందం పొందాడు. అనంతరం సేవాసమితి ఆధ్వర్యంలో వారికి వినతి పత్రం అందజేసి ధర్నాను విరమించారు. కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు ధూపం నాగరాజు, ప్రధాన కార్యదర్శి పొగాకు అనిల్ కుమార్ , కోశాధికారి విశ్వనాథం గంగాధర్ , కమిటీ సభ్యులు భీమ కిషోర్ కుమార్ ఉన్నారు.

నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
ఆదివారం 1 జనవరి 2023



ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు: కలెక్టర్

కందనూలు: నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలకు కలెక్టర్ ఉదయ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2023 సంవత్సరంలో జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోశాలతో అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు. జిల్లాలో మంచి పంటలు పండి, పారిశ్రామిక, విద్యా పరంగా అభివృద్ధిని సాధించాలని కోరుకుంటున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చాలా నోటిఫికేషన్లు జారీ చేసినందున నిరుద్యోగ యువత కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలన్నారు. నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రవేశపెడుతున్న అన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందేవిధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. కరోనా మహమ్మారిని తరిమికొట్టే విధంగా మాస్క్ ధరించి ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోరారు.

కూరగాయల సాగుపై అవగాహన సదస్సు



నవతెలంగాణ- తాడూర్

మండలంలోని గుంతకోడూరు గ్రామంలో శనివారం పాలెం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతు లకు కూరగాయల సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త శంకర్ మిరపలో పూతను ఆశించే కొత్త రకం తామర పురుగు నివారణ, సమగ్ర యజమాన్యం, తెగుళ్ల నివారణకు చేపట్టవలసిన జాగ్రత్తల గురించి రైతులకు తెలియజేశారు. అదేవిధంగా వేసవికాలంలో టమోటా సాగుపై పలు సూచనలను చేశారు. కార్యక్రమంలో ఉద్యానవన అధికారి మహేశ్వరి, వ్యవసాయాధికారి సాయి రమేష్ , ఏఈఓ చంద్ర ప్రకాష్, గ్రామ రైతులు వెంకటయ్య శ్రీశైలం, పాషా, శ్రీనివాస్, గణేశ్, ఎల్లయ్య, బాల్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగ విద్యార్థికి త్రీవీలర్ వాహనం వితరణ



నవతెలంగాణ- తెలకపల్లి

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చొరవతో చారిటబుల్ ట్రస్టు ద్వారా మండల కేంద్రంలోని సిఎల్ఆర్ విద్యాసంస్థ డిగ్రీ కళాశాలకు చెందిన వికలాంగ విద్యార్థికి త్రీ వీలర్ వాహనం అందజేసినట్లు కరస్పాండెంట్ వి. రాజమహేందర్ రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని సిఎల్ఆర్ విద్యాసంస్థలో విద్యార్థి పవన్‌కుమార్‌కు విద్యాసంస్థ సభ్యులు జి.రాజేందర్‌రెడ్డితో కలిసి త్రీవీలర్ వాహనాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థ సభ్యులు జి రాజేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ మర్యాద ప్రకాష్ రెడ్డి, ఎస్ సందీప్ కుమార్, అధ్యాపకులు భాస్కర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

రజక వృత్తిదారుల సంఘం కమిటీ



నవతెలంగాణ-వంగూరు

మండలంలోని పోల్కంపల్లి గ్రామంలో అంకు సురేందర్, మేకల కృష్ణయ్య ఆధ్వర్యంలో రజక వృత్తిదారుల సంఘం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. గ్రామ అధ్యక్షుడిగా భోజరాజు కాశీనాదం. ప్రధాన కార్యదర్శిగ పుప్పాల రవీందర్, ఉపాధ్యక్షుడిగా అంకు రాములు, జూపల్లి మల్లయ్య, అంకు గణేష్ , మహిళా అధ్యక్షురాలిగా పుప్పాల శ్రీలత, అంకు సంధ్య భోజరాజు, అలివేలు కోశాధికారిగా అంకు వెంకటయ్య, జూపల్లి చిన్న జంగయ్య, సోషల్ మీడియా ఇన్చార్జిగా అంకు మహేష్ ,జూపల్లి శ్రవణ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా గౌరవ అధ్యక్షులు పైళ్ళ గోపాల్ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు రజక సంఘం రజక సంఘం జిల్లా సీనియర్ నాయకులు శ్రీరాములు మండల అధ్యక్షులు పగిళ్ల సత్యం అశోక్ ,గ్రామ రజక సంఘం సభ్యులు పాలొన్నారు.

మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- గట్టు ఎస్సై పవన్‌కుమార్

నవతెలంగాణ-గట్టు



మండల ప్రజలు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపు తున్నానని గట్టు ఎస్సై పవన్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని ఇతరులకు ఇబ్బంది కలిగించొద్దన్నారు. బహిరంగ ప్రదేశాల్లో సంబరాలు సమావేశాలు జరుపుకోకుండా, ఎవరి ఇళ్లల్లో వారు కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా బహిరంగ ప్రదేశాల్లో ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తించిన వారిపై శాఖాపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురికావడమే కాకుండా ఇతరులను ప్రమాదాలకు గురి చేయొద్దన్నారు. జిల్లా ఎస్పీ రంజాన్ రతన్ కుమార్, డీఎస్పీ రంగస్వామి , సిఐ చంద్రశేఖర్ సూచనల మేరకు గట్టు మండల పరిధిలోని గ్రామాలలో నిరంతరాయంగా ప్రత్యేక నిఘాతో పెట్రోలింగ్ ఏర్పాటు చేశామన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో ఇతరుల నుండి ఎటువంటి అంతరాయం,అసౌకర్యం కలిగినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.

నూతన సంవత్సరానికి ఘన స్వాగతం



నవతెలంగాణ -కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ సైన్స్ కళాశాల విద్యార్థులు శనివారం నూతన సంవత్సరంకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులు రంగవల్లికలతో ముగ్గులు వేసి పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ఇటిక్యాల- నవతెలంగాణ



మండల పరిధిలోని ఎర్రవల్లి సరస్వతి ఇంటర్నేషనల్ పాంశాలలో శని వారం 2023 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కొత్త సంవత్సరంలో చదువులో లక్ష్యాలు నిర్దేశించుకుని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. సెల్ ఫోన్‌లను ఎక్కు వగా ఉపయోగిస్తే సమయం వృధా అవుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లల కు ఫోన్లను ఇవ్వవద్దని సూచించారు. అనంతరం విద్యార్థులు నృత్యాలతో అల రించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రధానో పాధ్యాయులు వెంకటేశ్వర్ రావు, సంధ్య, నందిని, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

రవాణారంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధానకార్యదర్శి కార్యదర్శి పాదిలి రామయ్య



నవతెలంగాణ- కందనూలు

తెలంగాణ రాష్ట్రంలో రవాణా రంగంపై జీవిస్తున్న 25 లక్షల మంది కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొదిల రామయ్య డిమాండ్ చేశారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీపురం అడ్డా చౌరస్తాలో ప్రజా సంఘర్ష యాత్ర గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల మంది రవాణా రంగా కార్మికులు జీవిస్తున్న వారి కోసం ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం తీసుకోకపోవడం పాలకుల యొక్క నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. ఈ రవాణా రంగ కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సంఘర్ష యాత్ర పేరుతో జీపు జాత ఖమ్మం జిల్లాలో ప్రారంభమై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ యాత్ర కొన సాగుతుందని ఆయన అన్నారు ఈ యాత్ర ప్రధాన ఉద్దేశం రవాణా రవానరంగంపై ఆధారపడి జీవిస్తున్న 25 లక్షల మంది కార్మికులకు ప్రయోజనం చేకూర్చే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తెచ్చిన మోటార్ వాహనాల చట్టం 2019ని వెంటనే రద్దు చేయాలని, కేరళ రాష్ట్రంలో నిర్వహిస్తున్న సహారా యాప్ తరహాలో తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని స్పెషల్ డ్రైవ్ పేరుతో వాహనాలపై విధిస్తున్న భారీ జరిమానాలను వెంటనే తగ్గించాలని 12 పాయింట్ల ఆధారంగా విధిస్తున్న జరిమానాలు వెంటనే తగ్గించాలని పై సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న ఈ జీపుజాత రాబోయే రోజుల్లో రవాణా రంగ కార్మికుల సంక్షేమం కోసం వారి యొక్క హక్కుల సాధించడంలో ప్రధాన భూమిక పోషిస్తుందని దానికోసం రాబోయే రోజుల్లో ఐక్య ఉద్యమాలు నిర్మిస్తామని ఆయన ఈ సందర్భంగా అన్నారు అందులో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి ఈ జీపు జాత ఈనెల 5న ఉదయం జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని ఈ జీపుజాతకు రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులు పెద్ద ఎత్తున స్వాగతం పలికి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కురుమూర్తి, శ్రీశైలం, సలేశ్వరం, ఆనంద్, వెంకటేష్, సుల్తాన్, కృష్ణయ్య, వెంకటయ్య, సిరాజ్, శ్రీను, ఖాజా బాబా, మైనుద్దీన్, బాలస్వామి, బాబు, కృష్ణయ్య, నక్క శీను, రాములు, వెంకటయ్య, సాయిలు, రమేష్, లక్ష్మయ్య, మహేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అనాధ పిల్లలకు ప్రత్యేక రెసిడెన్షియల్ ఏర్పాటు చేయాలి

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ



నవతెలంగాణ- కోడేరు

రాష్ట్ర ప్రభుత్వం అనాధ పిల్లల కోసం ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. మండల పరిధిలోని నాగులపల్లి తండాకు చెందిన నలుగురు అనాధ పిల్లలను ఆయన పరామర్శించారు. కొన్ని ఏళ్ళ క్రితం క్యాన్సర్ వ్యాధితో తల్లి మరణించగా ఇటీవల తండ్రి కూడా అనారోగ్యంతో మృతి చెందడంతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆ చిన్నారులను పరా మర్శించి మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏడున్నర ఏళ్ల క్రితం అనాధ పిల్లలకు ప్రభుత్వమే అమ్మానాన్న అని మాట్లాడిన సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని ఇప్పటికీ నెరవేర్చలేదన్నారు. అలాగే ఈ సంవత్సరం జనవరి 8న మంత్రి కేటీఆర్ మంత్రి వర్గ సంఘంలో అనాధ పిల్లల కొరకు ప్రత్యేక రెసి డెన్షియల్లను జిల్లాకు ఒకటి ఏర్పాటు చేయాలని తీసుకున్న నిర్ణయం అమలు కాలేదన్నారు. కరోనా కారణంగా ఈ రెండేళ్లలో కాలంలో చాలామంది చిన్నారులు తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మిగిలారని వారి పరిస్థితి అగమ్య గోచ రంగా ఉన్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ అనగారిన అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్ కల్పించినట్లే అనాధ చిన్నారులకు కూడా ప్రత్యేక రిజర్వేషన్ సౌకర్యం కల్పించి స్మార్ట్ కార్డులు అందజేసి అన్ని రకాలుగా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట సీనియర్ నాయకులు విజయ్, కోళ్ల శివ, మంద నరసింహ, మద్దిలేటి, అగ్ర స్వామి, ఎమ్మెస్ఎఫ్ రాష్ట్ర నాయ కులు కార్తీక్, యాదగిరి, మండల అధ్యక్షులు దేవర పాగ బుగ్గ స్వామి, యాప చెట్టు లాలు, మాజీ మండల అధ్యక్షులు మిద్దె కృష్ణయ్య దేవరపాగ నరసింహ, జోగు నాగ శేషు, నాగులపల్లి కృష్ణ, మైలారం సర్పంచ్ మశన్న ఉన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారమే ఎస్ఎఫ్ఐ లక్ష్యం

జిల్లా ఉపాధ్యక్షుడు కార్తీక్



నవతెలంగాణ -కందనూలు

విద్యారంగ సమస్యల పరిష్కారమే ఎస్ఎఫ్ఐ లక్ష్యమని సంఘం జిల్లాఉపాధ్యక్షుడు కార్తీక్ అన్నారు. శనివారం నాగర్ కర్నూల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ అధ్యయనం పోరాటం అనే నినాదంతో ముందుకు సాగుతోందన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉన్నత విద్యారంగాన్ని కాషాయకరణ చేస్తా ఉన్నారని వారన్నారు రాష్ట్రంలో కేజీటుపీజీ వరకు ఉచిత విద్య అందించాలని కేజీబీవీ లలో హాస్టల్లో పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు దేశంల అతిపెద్ద విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. ఈ ప్రజాస్వామ్యం,సోషలిజం అనే లక్ష్యాలతో 11 మంది సభ్యులతో ఏర్పడి 53 ఏళ్ల విద్యార్థి ఉద్యమం ప్రస్తుతం కోటి మంది సభ్యులతో ఉన్న ఏకైక విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ. 53 సంవత్సరాలు వచ్చినప్పటికీ విద్యార్థుల పక్షాన విద్యార్థి న్యాయం కోసం పోరాటం చేస్తుంది. చాలామంది విద్యార్థి నాయకులని కోల్పోయిన, నిర్బంధానలు ఎదుర్కొంటూ, ఓర్వలేని వ్యక్తులు దాడులు చేస్తున్నప్పటికీ ఎక్కడ కూడా వెనక్కి తగ్గకుండా నిత్యం విద్యార్థుల పక్షాన ఉంటూ అనేక రూపాల్లో భవిష్యత్తులో విద్యారంగం కోసం పోరాటం చేస్తామని, మా దేహాలు ముక్కలైన కానీ, ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం, అనే నినాదంతో ముందు అడుగు వేస్తున్నాం. రాబోయే రోజుల్లో కూడా మన తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కాక అనేకమంది విద్యార్థులు మధ్యలో చదువులు ఆపేస్తున్నారు. కాబట్టి ఇకనుండి విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము. కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని 53వ ఏళ్ల విద్యార్థి ఉద్యమ స్ఫూర్తితో తరిమి కొట్టేదాకా పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రవి బన్నీ విగ్నేశ్వర్ చందు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ -బిజినేపల్లి

బిజినాపల్లి మండలం వడ్డేమాన్ గ్రామంలో శనివరం సీపీఐ 98వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల కార్యదర్శి జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ పార్టీ వ్యవస్థాపక దినోత్సవ స్ఫూర్తిగా తీసుకొని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చేస్తున్న రాజ్యాంగ సంస్థల విధ్వంసాన్ని అరికట్టేందుకు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శివయ్య, సాయిలు, నాగమ్మ, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలో సీపీఐ వార్షికోత్సవం సందర్భంగా పార్టీ గ్రామ కార్యదర్శి దస్తగిరి జెండా ఎగుర వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన నిరంతర పోరాటాలు చేస్తున్న పార్టీ కమ్యూనిస్టు పార్టీ అనిఅన్నారు. ఎన్నో ప్రాంతీయ పార్టీలు పుట్టు కొచ్చినప్పటికీ ప్రజా సమస్యల సాధనకై పోరాడుతున్న పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని భూమి పై మానవులు ఉన్నంతకాలం పార్టీ ఉంటుందన్నారు. విద్యార్థి యువకులు నిరుద్యోగులు ఆలోచించి కమ్యూనిస్టు పార్టీని ముందుకు తీసుకుపోయే విధంగా యువత కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సూర్య శంకర్ గౌడ్, మండల కార్యదర్శి వేనేపల్లి రవీందర్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దేశామోని అంజి, గౌరెడ్డిపల్లి సిపిఐ నాయకులు భీముడు, లాలు ,బాలస్వామి, నారాయణ, ముత్యాలు, నడపయ్య, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.



ఎస్‌టియూటిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ -కందనూలు

ఎస్‌టియుటిఎస్ 2023 క్యాలెండర్‌ను డీఈఓ గోవిందరాజులుచేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సుదర్శన్, ప్రధాన కార్యదర్శి మురళి , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీధర్ రావు, ఉపాధ్యక్షులు పి.సతీష్, రాష్ట్ర కార్యదర్శి ఈశ్వర్, రమేష్, నాగంకర్నూల్ మండలఅధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, కార్యదర్శి సురేష్‌బాబు , లక్ష్మణరావు, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు

ఆడపడుచులను ఆదుకోవడమే లక్ష్యం

- జకినాలపల్లి సర్పంచ్ అనిల్ రెడ్డి



నవతెలంగాణ - ఊరుకొండ

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, గ్రామపంచాయతీ పరిధిలోని ఆడపడుచులను ఆదుకోవడమే తన లక్ష్యమని జకినాలపల్లి సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అన్నారు. శనివారం ఊరుకొండ మండల పరిధిలోని జకినాలపల్లి గ్రామానికి చెందిన పోలె జంగమ్మ జంగయ్య దంపతుల కూతురు పుష్ప వివాహానికి రూ.15వేల అర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను సర్పంచ్‌గా ఎన్నికైన నాటి నుండి నేటి వరకు గ్రామంలో ఏ ఇంట్లో ఆడబిడ్డ పెళ్లి జరిగినా తన వంతు సాయంగా రూ.15వేలు అందజేస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాస్కర్, శంకర్, ఆడపడుచు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామిపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

- ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

నవతెలంగాణ- కందనూలు



అయ్యప్పస్వామిపై అనుచిత వ్యాఖ్యలు సరికాదని నాగర్‌కర్నూల్ ఎమ్మె ల్యే మర్రి జనార్దన్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఓయూ విద్యార్థి భైరి నరేష్ హిందూ దేవుళ్ళపై అనుచిత వ్యాఖ్యలు చేయటం సరికాదని, సమాజంలోని వ్యక్తులు ఇతర మతస్థుల మనోభావాలు దెబ్బతీసేలా, వారిని రెచ్చగొట్టేలా మాట్లాడకూడదని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఇటువంటి మత విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలను సహించబోమని స్పష్టం చేశారు. ఇతరుల మనోభావాలు దెబ్బతీసేలా ఎవరు మాట్లాడినా, వ్యవహరించినా సరే ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.

' కఠినంగా శిక్షించాలి'



తెలకపల్లి: అయ్యప్పస్వామిపై అనుచిత వాఖ్యలు చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడిన భైరి నరేష్‌ను కఠినంగా శిక్షించాలంటూ అయ్యప్పమాలదారులు శనివారం మండల కేంద్రం లోని నెహ్రూ, వివేకానంద చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. అనంతరం భైరి నరేష్‌పై చర్యలు తీసుకోవాలంటూ ఎస్ఐ వి.ప్రదీప్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు.

మరమ్మతులకు నోచుకోని కల్వర్ట్

- రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న ప్రజలు



నవతెలంగాణ- వంగూరు

మండలంలోని వెలుమల్లపల్లి వంగూరును కలిపే రోడ్డు మార్గమధ్యంలో ఉన్న కల్వర్ట్ మరమ్మతులకు నోచుకోకపోవడంతో వేలు మల్లపల్లి, వంగూరు గ్రామాల ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పాలకుల దృష్టికి తీసుకువెళ్తే ఫలితం లేకపోయిందని ఇరువురు గ్రామ ప్రజలు వెల్లడించారు. మొదలు కల్వర్ట్ నిర్మించి రోడ్డు పనులు చేపడతారు కానీ, గుత్తేదారులు రోడ్లు వేసి చేతులు దులుపుకొని కల్వర్టు వెయ్యకపోవటంలో ఆంతర్యం ఏంటి అని పలువురు చర్చిస్తున్నారు. నాణ్యత ప్రమాణాలు లోపించడం వల్లనే వేసిన రోడ్లు కూడా తెగిపోవడం జరుగుతుందని తెలిపారు. ఇబ్బందులు పడుతూ వంగూరు గేటు మీదుగా వెలుమల్లపల్లి గ్రామానికి వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని, మరియు పాలకులు దృష్టి పెట్టి వెంటనే మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

సఖీ సెంటర్ టీం ద్వారా అవగాహన సదస్సు

నవతెలంగాణ-ధరూర్

జోగులాంబ గద్వాల జిలాకేంద్రంలోని ఏడో వార్డ్ పిడుగుండ్ల హనుమాన్ కాలనీలో శనివారం సఖి సెంటర్ టీం మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఏ.హర్షిత, కేస్ వర్కర్ సరోజ, సరస్వతి, పారామెడికల్ కీర్తన, లీగల్ అడ్వైజర్ నరసింహులు పాల్గొని మాట్లాడుతూ మహిళలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా, అత్తమామల వేధింపులు, కుటుంబ సభ్యులనుంచి వేధింపులు వచ్చినా సఖి ఓఎస్సి సెంటర్ ,టోల్ ఫ్రీ నెంబర్ 181 ఫోన్ చేస్తే సమస్యలను పరిష్కరించనునట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు, అంగన్వాడి టీచర్, ఆయా తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

గట్టు: మండలం పరిధిలోని ఆలూరు గ్రామంలో ఆంజనేయ స్వామి జాతర , గోకర్ సబ్ ఉర్సు సందర్భంగా జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం ఎంపీపీ విజయ్‌కుమార్, జడ్పిటిసి బాసు శ్యామల హనుమంతు నాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కురువ మల్లమ్మ ,గ్రామ పెద్ద లు అలే నర్సన్‌గౌడ, ఎంపిటిసి ఆనంద్ గౌడ ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బిలకంటి రాము, టిఆర్ఎస్ కార్యకర్తలు మేస్త్రి తిమ్మప్ప, దొడ్డి కర్రెప్ప ,జమ్మన్న, మాల ఈరన్న, కుమ్మరి రాముడు, తిమ్మప్ప, డీలర్ తిమ్మప్ప ,కాసిం, మహేష్ గౌడు, ఆలూరు బీఆర్ఎస్ కార్యకర్తలు, టోర్నమెంట్ నిర్వాహకులు బోయ బసవరాజు ,మెడికల్ షాప్ గోవిందు, ఆత్మూరు రాజు, వివిధ గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.



దళారులు లేకుండా విత్తన పత్తిసాగు అయ్యేలా చూడాలి

• నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్



నవతెలంగాణ- ధరూర్

మధ్య దళారులు లేకుండా విత్తన పత్తిసాగు అయ్యేలా చూడాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు. శనివారం ఆయన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎంవీ.రెడ్డి తో కలసి హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ లో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీలో అగ్రికల్చర్ హబ్ సీఈవో, డైరెక్టర్ విజయ్ ,ముకేశ్ రామగోని బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్‌లను కలిసి జోగులాంబ గద్వాల జిల్లాలో మధ్యవర్తుల ద్వారా విత్తనపత్తి రైతులు మోసపోతున్నారని, మధ్యవర్తులు లేకుండా నేరుగా రైతుల ద్వారానే విత్తన పత్తిని సాగు చేసే దిశగా ఏ విధమైన చర్యలు తీసుకోవాలోని కోరారు. రైతులకు సలహాలు,సూచనలతొ పాటు సహకారం ఉండాలని కోరారు. వారి వెంట నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిలా కన్వీనర్ బుచ్చిబాబు ఉన్నారు.

ఉండవెల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ

నవతెలంగాణ- ఉండవల్లి

ఉండవెల్లి పోలీస్ స్టేషన్‌ను శనివారం జోగులాంబ గద్వాల జిల్లా డీఎస్పి రామస్వామి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీసుల రికార్డులను పరిశీలించారు. ఫిర్యాదులను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని ఎస్సై బాలరాజ్ కి సూచించారు. పెండింగ్లో లేకుండా కేసులను పరిష్కరించాలని సూచించారు. విధి నిర్వహణలో పోలీసులు నిర్లక్ష్యం వహించకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ సురేష్ నాయక్, ఏఎస్ఐ అయ్యన్న, హెడ్ కానిస్టేబుల్ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

న్యూ ఇయర్ వేడుకలు సంతోషంగా జరుపుకోవాలి

• మల్దకల్ ఎస్సై శేఖర్

నవతెలంగాణ -మల్దకల్



మల్దకల్ మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని ఇతరులకు ఇబ్బంది కలిగించొద్దని ఎస్సై శేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో సంబరాలు సమావేశాలు జరుపు కోకుండా, ఎవరి ఇళ్లల్లో వాళ్ళు కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపు కోవాలని సూ చించారు. నిబంధనలకు విరుద్ధంగా బహిరంగ ప్రదేశాల్లో ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తించిన వారిపై శాఖాపరంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురికావడమే కాకుండా ఇతరులను ప్రమాదాలకు గురి చేయొద్దన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రత్యేక నిఘాతో పెట్రోలింగ్ ఏర్పాటు చేశామన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో ఇతరుల నుండి ఎటువంటి అంతరాయం,అసౌకర్యం కలిగినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన

నవతెలంగాణ- ఉండవల్లి

పంచాయతీ కార్యదర్శులకు ఫీల్డ్ అసిస్టెంట్లకు గూగుల్ మీట్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు మండల అభివృద్ధి అధికారి రమణా రావు అన్నారు. శనివారం మండలంలోని అన్ని గ్రామపంచాయతీ పరిధిలోని నర్సరీ ల్యాండ్ బ్యాగ్ ఫిల్లింగ్, పారిశుధ్య పనులపై సమీక్షించారు. పంచాయతీ కార్యదర్శులకు తడి, పొడి చెత్తను వేరు చేసే లో భాగంగా ప్రతిరోజ ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామాల్లో పనిచేసే వర్కర్లకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని వారు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది వాచర్లు పాల్గొన్నారు.

అక్రమ అరెస్ట్‌లతో ఉద్యమాన్ని ఆపలేరు

• ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్

నవతెలంగాణ -ధరూర్

అక్రమ అరెస్టులతో ఉద్యమ్యాన్ని ఆపలేరని ఎన్ఎస్‌యుఐ జోగులాంబ గద్వాల్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిక్రూట్మెంట్‌లో జరుగుతున్న అవకతవకలకు నిరసనగా శనివారం రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా స్థానిక పోలీసులు ఎన్ఎస్‌యుఐ నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

రుణాలు చెల్లించిన రైతులకు సన్మానం

• పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి



నవతెలంగాణ -నర్వ

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నర్వ పరిధిలో గల ఆయా గ్రామా రైతులు తీసుకున్న రుణాన్ని పూర్తిగా చెల్లించినందుకు గాను రైతులను చైర్మెన్ లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువాలతొ సన్మానిం చారు. సహకార సంఘము పరిదిలొ ఇంకా 196 మంది రైతుల నుంచి సుమారుగా రూ.4,50,00,000 రుణాలు వసూలు కావల్సిఉందన్నారు. కావున రైతులు తమ రుణాలను సకాలంలో చెల్లించి సంఘానికి సహకరించాలన్నారు. ఓటి యెస్ ద్వార తీసుకున్న రుణము లో 60 శాతము రుణం చెల్లించి పూర్తిగా ఖాతాలను తొలగించాలన్నారు. కార్యక్రమములో పాలక వర్గ సభ్యులు పల్లె శేఖర్, రైతులు డి కృష్ణారెడ్డి,రాయికోడ్ గ్రామ రైతు అంజనేయులు గౌడ్, ఆనంద్ ,రామ్ రెడ్డి, సత్యన్న, ఖజామైనొద్దీన్ ,ఎక్లాసుపూర్ గ్రామా సర్పంచు చింతలయ్య ,పాల్గొన్నారు.

మోడల్ స్కూల్స్‌ను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలి

• జోగులాంబ గద్వాల

జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



నవతెలంగాణ-ధరూర్

జిల్లాలో ఎంపిక చేయబడ్డ 24 మోడల్ స్కూల్స్‌ను ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు చదువుకునేందుకు వీలుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులకు ఆదేశించారు. శనివారం కలెక్టర్ చాంబర్లో ఉద్యాన వన శాఖ, పంచాయతీరాజ్ డీఈలతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మన ఊరు మన బడి కార్యక్రమంలో బాగంగా ప్రతి మండలానికి రెండు పాఠశాలల చొప్పున 24 మోడల్ స్కూల్స్ ఎంపిక చేశామని , ఎంపికైన పాఠశాలలను విజిట్ చేసి పనులు, మౌలిక సదుపాయాలతో పాటు లాన్ గ్రాస్స్, గార్డెనింగ్, పూల మొక్కలు ఏర్పాటు చేసేందుకు అయ్యే అంచనా వివరాలు సమర్పించాలని సూచించారు. మండలానికి 2 చొప్పున మొత్తం 24 మోడల్ స్కూల్స్ లో పనులు పూర్తి చేసి గ్రీనరీ పెంచే విధంగా పాఠశాల లకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్ , ఉద్యానవన శాఖ అధికారి అక్బర్, డీఈలు రవీందర్, సలీం తదితరులు పాల్గొన్నారు.

రవాణారంగ కార్మికుల జీపు యాత్రను విజయవంతం చేయండి

• సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-ఉండవల్లి

రవాణా రంగ కార్మికుల సమస్యలపై ఈ నెల 3 నుంచి 11 వరకు నిర్వహిస్తున్న జీపు యాత్ర కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం అలంపూర్ చౌరస్తాలో జీపు యాత్ర పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 20 లక్షల మంది పైగా కార్మికులు రవాణా రంగంలో పనిచేస్తున్నారని ఆటో, టాక్సీ, గూడ్స్ రవాణా, స్కూల్ బస్సులో పనిచేస్తున్నారని చదువులు చదువుకున్నా ఉద్యోగాలు దొరకని పరిస్థితుల్లో స్వయం ఉపాధి కోసం అనేక మంది రవాణా రంగాన్ని నమ్ముకొని బతుకుతున్నారన్నారు. వారి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

వీరికి సంక్షేమ పథకాలు అమలుపరచంలో ప్రభు త్వం పూర్తిగా విఫలమైందని వారు విమర్శించారు. పథకాలకు నోచుకోకుండా వేధింపులకు గురవుతు న్నారని వారు అన్నారు. కుటుంబాలు పోషించు కోలేక బతుకు బారమై మరణమే శరణం అంటు న్నారని తెలిపారు. పెంచిన ఫైన్లను తగ్గించాలని తదితర డిమాండ్లు పరిశీలించాలని వారు కోరారు. జీపుజాతలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ షావలి, రఘు గౌడ్, సూరి , మద్దన్న తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన

నవతెలంగాణ - మరికల్



మరికల్ మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనం పెంచాలంటూ నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దత్తాత్రేయకు అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటిసి నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు పి వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ, 3000 రూపాయలు అదనంగా పెంచాలంటూ ఆయన డిమాండ్ చేశారు. గతంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సమావేశాల్లో మధ్యాహ్న భోజన కార్మికులకు రూ. 3000కు పెంచుతున్నట్లు సభా ముఖంగా హామీ ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నిలబెట్టుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు మహాదేవమ్మ ,అంజమ్మ ,ఎర్రమ్మ, అనురాధ, రఘు ,ఆశ బేగం, సువర్ణ ,తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిభాయి పూలే జయంతిని జాతీయ మహిళా దినోత్సవంగా జరుపాలి

• వెల్దండ సర్పంచ్ భూపతి రెడ్డి



నవతెలంగాణ- వెల్దండ

సావిత్రి భాయి పూలే జయంతిని జాతీయ మహిళా దినోత్సవంగా జరుపాలని వెల్దండ సర్పంచ్ భూపతిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో సావిత్రి భాయి పూలే జయంతి ఉత్సవాలలో భాగంగా ఆయన రథానికి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే మహిలల చదువు కోసం 1848 లో జనవరి 1న పూణే లో మొట్ట మొదటి పాఠశాలను ప్రారంభించారని అన్నారు.అణగారిన వర్గాల కోసం నిరంతరం సావిత్రి భాయి పూలే కృషి చేశారని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిపి జయ ప్రకాష్ సర్పంచ్ మైసయ్య,నాయకులు వెంకటేష్ ముదిరాజ్,వెంకటేష్ ముదిరాజ్,శశి కుమార్,దేవేందర్ జగదీశ్వర్ విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

'బైరి నరేష్‌ను వెంటనే అరెస్టు చేయాలి'



నవతెలంగాణ -ఉండవల్లి

అయ్యప్ప స్వామిని అవమాన పరిచే విధంగా అనుచిత వాక్యాలు చేసిన బైరీ నరేష్ ను వెంటనే అరెస్టు చేయాలని అయ్యప్ప స్వాముల తాలూకా అధ్యక్షులు చల్ల దామోదర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం అల్లంపూర్ చౌరస్తా ఉండవల్లి మండలంలో ర్యాలీతో నిరసన వ్యక్తపరిచారు. జోగులాంబ గద్వాల జిల్లా డీఎస్పీ రామస్వామి సీఐ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఉండవెల్లి పోలీస్ స్టేషన్లో చర్యలు తీసుకోవాలని వినితి పత్రాన్ని అందజేశారు. ఇటువంటివి మళ్ళీ పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి యూనియన్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి రాజేందర్ రెడ్డి తదితరులు స్థానికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ఊట్కూర్

అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నాస్తిక సమాజం అధ్యక్షుడు బైరి నరేష్‌పై చట్టపరంగా చర్య తీసుకోవాలంటూ ఊట్కూర్ చెక్ పోస్ట్ వద్ద అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా గురు స్వాములు మాట్లాడుతూ హిందు హిందువుల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడిన బైరి నరేష్ పై పీడియాట్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని అన్నారు . అనంతరం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు రఘువీర్ శంకర్ డి. హనుమంతు,రాము గౌడ్, భాను చందర్, నవీన్ గౌడ్, నర్సిములు, నాయకులు భరత్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ టీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ- నారాయణపేట టౌన్

పీఆర్టీయూ టీఎస్ 2023 నూతన క్యాలెండర్‌ను శనివారం కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిలాలో విద్యాభివృద్ధికి ఉపాధ్యాయ సంఘం సహకరించాలని అన్నారు. జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో విద్యాభివృద్ధికి సంఘం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. జిల్లాలో ఉపాధ్యాయులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వై. జనార్దన్ రెడ్డి, పేట మండల అధ్యక్షులు రఘువీర్, ప్రధాన కార్యదర్శి జనార్దన్, పట్టణ ప్రధాన కార్యదర్శి జహీరుద్దీన్, మద్దూర్ ప్రధాన కార్యదర్శి భాస్కర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పి. అనిల్ కుమార్, శ్రీనివాస్, అబ్దుల్ గఫార్, వెంకటేష్, అరవింద్, అనిల్ కుమార్, భానుప్రకాష్ ,బాలాజీ, విజయ్ కుమార్, రాజు నాయక్, సుదర్శన్, సత్యనారాయణ ,నర్సింలు, తిమ్మారెడ్డి ,బాలరాజ్, శ్రీనివాస్ ,నర్సింగ్ రావు, సీతారాములు, నాగేష్, మహేష్ కళ్యాణి, హేమన్స్, యూనుస్, వెంకటప్ప, సలాం తదితరులు పాల్గొన్నారు.

డీజిపిని కలిసిన పేట ఎస్పీ



నవతెలంగాణ -నారాయణపేట టౌన్

తెలంగాణ రాష్ట్ర నూతన డిజిపిగా బాధ్యతలు చేపట్టిన అంజనీకుమార్ ను నారాయణపేట ఎస్పీ.వెంకటేశ్వర్లు శనివారం హైదరాబాద్‌లోని డిజిపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

• పేట కలెక్టర్ కలెక్టర్ కోయ శ్రీహర్ష

నవతెలంగాణ- నారాయణపేట టౌన్



పేట జిల్లా ప్రజలకు 2023 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతో షాలతో ఉండాలని ఆకాంక్షించారు. జిల్లా అభివృద్ధి పథంలో పయనించాలని అన్నారు. మంచి పంటలు పండాలని పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం నుండి ఉద్యోగ నోటిఫికేషన్లు వెలువడిన నేపథ్యంలో నిరుద్యోగులు కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలని అన్నారు.

వాటర్ ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా



నవతెలంగాణ -ఊట్కూర్

గ్రామంలో మిషన్ భగీరథ నీళ్ల సరఫరా గత మూడు రోజుల నుండి కాకపోవడంతో గ్రామంలో ప్రజలకు ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా వాటర్ ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేయడం జరుగుతుందని తిప్రస్ పల్లి గ్రామ సర్పంచ్ సుమంగళ అన్నారు ఆమె శనివారం మాట్లాడుతూ మిషన్ భగీరథ నీళ్ల సరఫరా లేకపోవడంతో గ్రామంలో నీటి ఎద్దడి ఏర్పడిందని వాటి నివారణ కోసం గ్రామపంచాయతీ ద్వారా వాటర్ ట్యాంకర్ ను ఏర్పాటు చేసి గ్రామంలో ప్రజలకు నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు మిషన్ భగీరథ నీళ్ల సరఫరా అయ్యేవరకు వాటర్ ట్యాంకర్ ద్వారా ప్రజలకు నీటిని సరఫరా చేయడానికి తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడడానికి తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు.

'మందు పిచికారి చేసిన పొలాలకు దూరంగా ఉంచాలి'

నవతెలంగాణ-ఉండవల్లి

పశువులు, జీవాలను మందు పిచికారి చేసిన పొలాలకు దూరంగా ఉంచాలని మండల పశువైద్యాధికారి శిరీష సూచించారు. శనివారం చిన్న అందాల పాడు గ్రామంలో మృత్యువాత పడ్డ గొర్రెలను పోస్టుమార్టం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనిమల్ డెసిషన్ డయాగ్నోస్టిక్ లాబరేటరీ నుండి డాక్టర్ వచ్చి పోస్టు మార్టం నిర్వహించినట్లు ఆమె తెలిపారు. పపురుగుల మందు ప్రభావం వలన అట్టి పొలాల్లో గొర్రెలు వేసినప్పుడు మృత్యు చేరుతున్నట్లు వారు అనుమానం వ్యక్తపరిచారు. చనిపోయిన గొర్రెలను పోస్టుమార్టం నిర్వహించి వ్యాధి కారక నమూనాలను సేకరించి నిర్ధారణ నిమిత్తం కోసం హైదరాబాద్ కి పంపుతున్నట్లు వారు తెలిపారు.